# ఘనంగా దేవీశరన్నవరాత్రి వేడుకలు



కీసరగుట్టలో అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరీదేవిగా దర్శనం



బోడుప్పల్ ద్వారకానగర్‌లోని కొమురమ్మ ఆలయంలో అన్నపూర్ణదేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం



తూంకుంట మున్సిపాలిటీ గాయత్రిమహాక్షేత్రంలో వనదుర్గాదేవిగా అమ్మవారి అలంకరణ



రాంపల్లి మహంకాళి ఆలయంలో శ్రీ అన్నపూర్ణ దేవి ఆలంకరణలో అమ్మవారు



దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం గడిమైసమ్మ తల్లిని గాయత్రిదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా భవానీమాత మాలదారులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో మహంకాళి మాతగా దర్శనం ఇస్తున్న గాయత్రి అమ్మవారు

## ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**కీసర, అక్టోబర్8:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కీసర మండలం భోగారంలోని హోలిమేరి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన రిసెప్షన్, స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు విజయేంద్రరెడ్డి, అభిషేక్ అగస్త్యా, డీసీపీ జానకీ, ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించి తగిన సూచనలు, సలహాలు చేస్తున్నామన్నారు. హోలిమేరి కళాశాలో సీసీ కెమెరాలు, బారికేడ్లు, పార్కింగ్ వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ నుంచి మొదలుకొని ఓట్ల లెక్కింపు స్ట్రాంగ్ రూమ్, ఎన్నికలు ముగిసిన తరువాత రిసెప్షన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై అధికారులకు వివరించారు.



హోలిమేరి కళాశాలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

**మేడ్చల్, అక్టోబర్ 18:** మేడ్చల్ మండల పూడూరు, గోసాయిగూడ, మల్లన్న పారిశ్రామిక ప్రాంతం, మునీరాబాద్, ఆస్త్రా ఫార్మా తదితర గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు పట్టణ ఏఈ శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో అంతరాయం విధించునున్నామన్నారు.

## ఘట్‌కేసర్ మండల బీజేపీ నాయకుడి రాజీనామా

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 18:** విలువలు లేని బీజేపీలో ఇమడలేక రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ ఘట్‌కేసర్ మండల నాయకుడు కోమటిరెడ్డి ప్రవీన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధి ఎదులాబాద్‌కు చెందిన బీజేపీ మండల ముఖ్య నాయకుడు కోమటిరెడ్డి ప్రవీన్ రెడ్డి ఆ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు చెప్పారు.



బీజేపీ నాయకుడు ప్రవీన్‌రెడ్డి

## వివాహిత బలవన్మరణం

**జవహర్‌నగర్, అక్టోబర్ 18:** మద్యానికి బానిసైన భర్తను తాగుడు మానుకోవాలని పలుమార్లు చెప్పినా అతనిలో మార్పు కనిపించకపోవడంతో విసుగు చెందిన భార్య బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... యాప్రాల్‌లోని శైలిగార్డెన్ ప్రాంతంలో బండారు సౌజన్య, భర్త వెంకటేశ్వర్లుతో కలిసి నివాసం ఉంటుంది. ఇద్దరు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగించేవారు. మద్యం తాగవద్దని భర్త వెంకటేశ్వర్లును ఎన్నో సార్లు వారించినా వినకపోడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. ఈ క్రమంలో భార్య సౌజన్య(36) బుధవారం ఇంట్లోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం ఇంటికి వచ్చిన పనిమనిషి తలుపు తట్టగా తీయకపోవడంతో భర్తకు సమాచారం అందించింది. వాచ్‌మెన్ సాయంతో తలుపు తీసి చూడగా ఆత్మహత్యకు పాల్పడినట్లు కనిపించింది. ఆమెను కింది దించి చూడగా అప్పటికే మృతి చెందింది. ఈ మేరకు కుటుంట సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 31 వరకు ఓటు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ

**కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18:** ఓటరు నమోదు దరఖాస్తులను ఈనెల 31 వరకే స్వీకరిస్తామని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్యాంప్రకాశ్ సూచించారు. బుధవారం కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలు రాజకీయ పార్టీల నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా, పారదర్శంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గం ఓటరు జాబితాను ప్రచురించామని జాబితాను పరిశీలించాలని రాజకీయ పార్టీల నేతలను కోరారు. అర్హులైన వారినుంచి ఈనెల 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రచారం, పోలింగ్ నిర్వహణపై అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అనుసరించాలని నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రచారంలో తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు, ఎన్నికల సిబ్బంది, ఆయా రాజకీయ పార్టీల నేతలున్నారు.



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న ఆర్వో శ్యాంప్రకాశ్

## నిలువెత్తు అభిమానం



మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సీఎం కేసీఆర్ సభ సందర్భంగా బీఆర్ఎస్ అభిమాని ఒంటిపై ఇలా కారుకు గుర్తుకే ఓటేయాలని రాసుకొని, నిలువెత్తు అభిమానాన్ని చాటుకున్నారు. –మేడ్చల్, అక్టోబర్ 18

## స్త్రీ శక్తి అవార్డు ప్రదానం

**శామీర్‌పేట, అక్టోబర్ 18:** తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ(టీసీఈఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ శక్తి అవార్డులో భాగంగా విభిన్న ప్రతిభావంతురాలు అయిన తుర్కపల్లి గ్రామానికి చెందిన నార విజయలక్ష్మక్ష్మికి స్త్రీ శక్తి అవార్డును బుధవారం గవర్నర్ తమిళిసై అందజేసి సన్మానించారు.

**PUBLIC NOTICE**

1. It is hereby informed to the General Public and other concerns that, Smt.Madi Reddy Swapna Reddy and Smt.Rapolu Rajeshwari claiming to be the absolute Owners of all that the Open Plot No. 42 part (West Side) admeasuring 130 sq. Yards sq. Yards (Out of 150 Sq. Yards) and Plot No. 43 part admeasuring 34.6 sq. Yards (out of 40 Sq. Yards)total admeasuring 164.6 sq. Yards or 137.60 Sq. Meters in survey No.. 40, situated at Nagaram Village and Gram panchayat Keesara Mandal, Medchal Malkajgiri Dist. Offered to sell to my client.

2. My client intends to purchase the same. If anybody have any Claim of objections for the aforesaid transaction over the aforesaid property, the same may be informed to the undersigned within 7 days from the date of publishing the present Notice. Failing which the transaction will be completed and no claims will be entertained latter.

**Sd/- P.RAMCHANDER,** Advocate
E.No. TS/365/1993
Office: Flat No. B, 1st Floor, Chiranjeevi Apartments, Block No.I, West Marredpally, Secunderabad -26.
Email: prclegal22@gmail.com
Cell: 9246537118, 9246245917